మీ వార్త మాకు పంపండి: 92949 92992
10.07.2024 | కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, సిరిసిల్ల
సంపుటి 01 | సంచిక 84
TELANGANA CAPITAL
# తెలంగాణ క్యాపిటల్
నిజం.. నిజాయితీ.. నిబద్ధత
TELANGANA CAPITAL NEWS
కాంప్లిమెంటరీ కాపీ www.telanganacapitalnews.com
పేజీలు 05



## వ్యాధులకు కేరాఫ్‌గా గ్రామాలు

### ఎక్కడికక్కడ లోపించిన పారిశుధ్యం
### కనిపించని క్లీన్ అండ్ గ్రీన్
### పట్టించుకోని ప్రత్యేక అధికారులు



(తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి)

వర్షాకాలం మొదలైంది. సీజనల్ వ్యాధుల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి. పలు జాగ్రత్తలు వహించాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.. అప్పుడే వ్యాధులను అరికట్ట వచ్చునని పలువురు అధికారులు చెప్పటమే తప్ప ఆచరణలో మాత్రం శూన్యం. మలేరియా, ఫైలేరియా, మెదడువాపు , డెంగీ , చికెన్ గున్యా , టైఫాయిడ్ , ధైర్య అక్షరా వంటి వ్యాధులు ప్రభలే అవకాశం వర్షాకాలంలో ఎక్కువగా ఉంటుంది ఇది ఎక్కువగా ఉండడానికి వర్షపు నీటి నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి. నీరు నిలువ ఉన్న ప్రాంతాలలో మలేరియా వ్యాప్తి చెంది దోమలు పెరుగుతాయని నీరు నిలిచి ఉండకుండా చూడాలని అధికారులు చెప్పడం వరకు మాత్రమే సరిపోతుంది. అపరిశుభ్రత వల్ల సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని చెత్తకుప్పలు రోడ్లపై ఉండకుండా చూడాలని చెప్పటమే తప్ప, వాటిని మాత్రం తొలగించాలన్న ఆలోచన అధికారులకు రావడం లేదని పలువురు గ్రామస్తులు విమర్శిస్తున్నారు. గ్రామాలలోని ప్రతి మురికి నీటి కాలువలను శుభ్రంగా ఉంచాలని ప్లాస్టిక్‌ను తొలగించి వేయాలని, కాలువలలో గడ్డి పెరగకుండా చూడాలని, బ్లీచింగ్, ఫాంగింగ్

- మిగతా 2లో..



## బోసిపోయిన రాజన్న ఆలయం

### ఆషాఢ మాసంతో రాజన్నకు తగ్గిన భక్తుల రద్దీ

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, వేములవాడ:** దక్షిణకాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడశ్రీరాజరాజేశ్వరస్వామి దేవాలయానికి ఆషాడ మాసం ఎఫెక్ట్ తో భక్తుల రద్దీ తగ్గిపోయింది. సోమవారం,ఈ రోజు రాజన్న ఆలయానికి భక్తుల తాకిడి లేకపోవడంతో కోడెల, 100 రూపాయల శీఘ్రదర్శనం, సర్వదర్శనం క్యూలైన్లు వెల వెల బోయాయి. ప్రతి ఆది, సోమ, శుక్రవారాల్లో భక్తుల రద్దీ అధికంగా ఉండే ఆలయానికి ఆషాడంఎఫెక్ట్ స్పష్టంగా కనిపించింది. దీంతో వచ్చే శ్రావణమాసంలో భక్తుల రద్దీ అధికంగా ఉంటుందని ఆలయ అధికారులు తెలిపారు. రాజన్న ఆలయంతో పాటు అనుబంధ ఆలయాలకు సైతం భక్తుల రద్దీ తగ్గింది.



2

## కాషాయం కదంతొక్కింది

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు:** కాషాయం జెండా కదం తొక్కి ప్రభుత్వ హామీలను ఎండగట్టే విధంగా రామడుగు మండలంలో ధర్నా కార్యక్రమం మంగళవారం చేపట్టింది. ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని చత్రపతి శివాజీ విగ్రహం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించి అనంతరం తాసిల్దార్ కార్యాలయం ముందు బైఠాయించారు.





## కాషాయం కదం తొక్కింది

- ప్రభుత్వ హామీలను ప్రశ్నించిన బిజెపి నాయకులు
- తక్షణమే అమలు చేయాలని డిమాండ్

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు:** కాషాయం జెండా కదం తొక్కి ప్రభుత్వ హామీలను ఎండగట్టే విధంగా రామడుగు మండలంలో ధర్నా కార్యక్రమం మంగళవారం చేపట్టింది. ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఛత్రపతి శివాజీ విగ్రహం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించి అనంతరం తాసిల్దార్ కార్యాలయం ముందు బైఠాయించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో అర్హులైన వారందరికీ ఉచిత రేషన్ కార్డులు, రైతు భరోసాను, రుణమాఫీని, నిరుద్యోగ భృతి, ఉద్యోగ నియామకాలను ప్రభుత్వం మరిచిందని వెంటనే వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలందరితో కలిసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ధర్నా అనంతరం మండల ఎమ్మార్వో భాస్కర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఉప్పు రామ్ కిషన్, తిరుమలాపూర్ మాజీ ఎంపీటీసీ మోడీ రవీందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు పొన్నం శ్రీనివాస్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శులు పోచంపల్లి నరేష్, పురిల్ల శ్రీకాంత్ గౌడ్, యువ మోర్చా మండల అధ్యక్షులు దుర్శేటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నలను ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే

**కోహెడ పీఏసీఎస్ చైర్మన్ దేవేందర్ రావు**



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కోహెడ:** వర్షాకాలం రాగానే గత ప్రభుత్వం ప్రతి ఎకరాకు ఖరీఫ్ లో ఐదు వేల రూపాయలు, యాసంగిలో ఐదు వేల రూపాయల చొప్పున పంట పెట్టుబడి కోసం సాయం అందించిందని, కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకున్న దాఖలాలే కనిపించడం లేదని కోహెడ ప్యాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు స్పష్టం చేశారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణలో వ్యవసాయ పనులు ప్రారంభమై నెల రోజులకు పైగా గడుస్తున్నా , నేటి వరకు రాష్ట్ర ప్రభుత్వం రైతన్నలకు పెట్టుబడి భరోసా ఇవ్వకపోవడం బాధాకరమని తెల్చి చెప్పారు. నైరుతి రుతుపవనాల రాకతో జూన్ మొదటి వారంలోనే తెలంగాణ రైతులు వ్యవసాయ పనులను ప్రారంభం చేసుకున్నారని తెలిపారు. దుక్కులు, దున్నటం విత్తనాలు నాటడం వంటి పనులన్నీ పూర్తి చేసుకున్నారని, వరి నార్లు పోసుకున్నారని ఆయన తెలిపారు. వరి నాటు వేద్దాం అంటే రైతులు పాట్లు పడాల్సి వస్తుందని, వారి ఇబ్బందులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి తక్షణమే రైతు భరోసా కింద సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతు భరోసా నిధులను రైతులకు చెల్లించాలని ఆయన పేర్కొన్నారు.

# వ్యాధులకు కేరాఫ్‌గా గ్రామాలు

మొదటిపేజీ తరువాయి..



చేయడం జరగాలి. ప్రతి శుక్రవారం డ్రైడేను విధిగా పాటించి, కాల్వలను శుభ్రపరచాలి. శుభ్రమైన ఆహారం తినాలని, ఆకుకూరలు, కాయగూరలు వండే ముందు కడగాలని, ఉడికించిన ఆహారాన్ని భుజించాలని అధికారులు తెలుపుతున్నారు. అలాగే ఫీల్డ్ సర్వే చేయాలని వైద్య శిబిరాలు నిర్వహించాలని తెలుపుతారు. కానీ అవి చేసిన దాఖలాలు లేవు. పరిశుభ్రత సీజనల్ వ్యాధుల నియంత్రణపై వాట్సప్ గ్రూపులలో సందేశాలను పోస్ట్ చేసి ప్రజలకు అవగాహన కల్పించాల్సిన, బాధ్యత అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేసి, సీజనల్ వ్యాధులు గ్రామాలలో విస్తరించకుండా తగు చర్యలు తీసుకోవాల్సి ఉంది. వర్షాకాలంలో నీరు నిలవవుండ కుండా చూడడంతో పాటు పలు జాగ్రత్తలు తీసుకుంటేనే దోమలు పెరగవు. అలా చేయటం వల్ల మలేరియా, డెంగ్యూ, తదితర విషపూరితమైన జ్వరాలు రాకుండా ఉండేందుకు ఎంతగానో అవకాశాలు ఉన్నాయి. వర్షాకాలం వచ్చిందంటే వర్షాలతో ఇండ్ల చుట్టూ నీటి నిలువ ఉండడంతో, రోడ్ల వెంట నీరు నిలవ ఉండడంతో డ్రైనేజీలలో మురికి నీరు, చెత్తాచెదారం ఉండడం వల్ల, దోమలు అధికం కావడం జరుగుతుంది. అలాగే అనేకమంది జ్వరాల బారిన పడి , ఆసుపత్రుల పాలు కావడం, ఖర్చుల పాలు కావటం జరుగుతుంది. ఇదిలా ఉండగా బెజ్జంకి మండల కేంద్రంలో డ్రైనేజీలు శుభ్రం చేయకుండా గడ్డితో చెత్త చెదారంతో నిండిపోయి ఉన్నాయి. చిన్నపాటి వర్షానికే బస్టాండ్ నుండి కరీంనగర్ వైపు వెళ్లే దారిలోని , ఇళ్లల్లోకి నీరు కూడా వస్తుంది . ఈ విషయమై సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సైతం బాధితులు గత పది రోజుల క్రితం ఫిర్యాదు చేయడం జరిగింది. ముందుచూపు లేకుండా నిర్మించిన డ్రైనేజీ వ్యవస్థతో పలువురి ఇళ్లల్లోకి నీరు చేరడంతో పాటు పలువురు రైతుల పొలాల్లోకి సైతం మురికి నీరు వెళ్తుంది. బెజ్జంకిలోని ఊరి చివర ఉన్న ఊర చెరువులోకి ఈ నీటిని మళ్లిస్తే ఎలాంటి నష్టం వాటిల్లదని పలువురు గ్రామస్తులు తెలుపుతున్నారు. బెజ్జంకి బస్టాండ్ ప్రాంతంలో పది రోజుల క్రితం విద్యుత్ శాఖ వారు చెట్లుకొమ్మలు కొట్టడం జరిగింది. కానీ ఇప్పటివరకు ఆ చెట్టు కొమ్మలను అక్కడనుండి తొలగించాలనే , ఆలోచన అధికారులకు రాకపోవటం శోచనీయం. వాటిని తొలగించే బాధ్యత గ్రామపంచాయతీ అధికారులదేనని విద్యుత్ శాఖ వారు, తాము ఎందుకు తొలగిస్తామని గ్రామపంచాయతీ వారు ఎటు తేల్చుకోలేక, చెత్తకుప్ప అలాగే ఉండిపోయింది. ఇంటి పైన గాని ఇంటి ముందు గానీ కొబ్బరి చిప్పలు తదితరులు వాటిల్లో ఎట్టి పరిస్థితుల్లో కూడా నీరు నిలవ ఉండకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రజలదేనని చెప్పే అధికారులు మాత్రం , బెజ్జంకి గ్రామపంచాయతీ భవనం పై నీరు నిలిచి ఉంటే ఆ నీటిని తొలగించాలనే ఆలోచన గాని, తలంపు గాని రాకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు తెలుపుతున్నారు . ఇప్పటికైనా అధికారులు స్పందించి దోమలు వృద్ధి కాకుండా చర్యలు చేపట్టాలని, చిన్నారులను, వృద్ధులను కాపాడాల్సిన బాధ్యత అధికారులదేనని పలువురు గ్రామీణులు కోరుతున్నారు. సరైన చర్యలు జాగ్రత్తలు పాటిస్తే డెంగ్యూ, మలేరియా జ్వరాల బారిన పడకుండా ప్రజలను కాపాడవచ్చునని, పలువురు అధికారులను వేడుకుంటున్నారు . ఇప్పటికైనా అధికారుల తీరు మారుతుందో లేదో వేచి చూడాల్సిందే మరి.




## శ్రీ ప్రగతి పాఠశాలలో గ్రీన్ కలర్స్ డే

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు:** రామడుగు మండలంలోని గోపాల్ రావు పేట శ్రీ ప్రగతి పాఠశాలలో గ్రీన్ కలర్స్ డే, వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గ్రీన్ కలర్ ప్రాముఖ్యతను, పచ్చదనం గురించి విద్యార్థులకు అవగాహన తెలిపారు. మానవాళి జీవితంలో గ్రీన్ కలర్ ప్రాముఖ్యత ను వివరించారు. అలాగే మొక్కలు పర్యావరణంలో కాలుష్య నివారణకు ఏ విధంగా దోహదపడతాయో వివరించారు. అనంతరం హరితహారం లో భాగంగా విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రాధాకృష్ణ, డైరెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, భూమయ్య, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలు, ప్రజా సమస్యలు పరిష్కరించాలి

**కాల్వ సురేష్ యాదవ్, సుంకరి సంపత్**




**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గన్నేరువరం:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం గన్నేరువరం ప్రజా సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో గన్నేరువరం తాశీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ బిక్షపతి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల కన్వీనర్, గౌరెల్లి మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి కాల్వ సురేష్ యాదవ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సుంకరి సంపత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందని హామీలను అమలు చేసి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మేనిఫెస్టో ఇచ్చిన హామీలు మహాలక్ష్మి పథకంలో భాగంగా 18 సంవత్సరాల నుండి ప్రతి మహిళకు నెలకు 2500 రూపాయలు ఇవ్వాలని ఖరీఫ్ సీజన్ రైతు భరోసా సాయం 7500 అన్నదాతకు అందించాలని వ్యవసాయ కూలీలకు 12000, కౌలు రైతులకు 15000 నేరుగా అకౌంట్లో వేయాలని ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ నిర్దేశిత గడువులోగా చేయాలని. డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని ఇంటి స్థలం లేని వారికి 200 గజాల స్థలాన్ని కేటాయించి ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు ఇవ్వాలని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరెల్లి మేకల పెంపకదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జీల ఎల్లయ్య యాదవ్, మండల నాయకులు పాశం వేణు యాదవ్, ముడికే శ్రీనివాస్ యాదవ్ , సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# గడువులోగా ప్రాజెక్టు పనులన్ని పూర్తి చేస్తాం

**నగర మేయర్ యాదగిరి సునీల్ రావు**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ కరీంనగర్:** స్మార్ట్ సిటీ ప్రాజెక్టు నిధులను వినియోగించుకొని కరీంనగర్ నగరాన్ని ఒక ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేసే ప్రక్రియ కొనసాగుతుందని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ కార్పోరేషన్ లిమిటెడ్ అభివృద్ధి లో భాగంగా మంగళవారం నగరంలోని మానేరు రివర్ ఫ్రంట్ (కేబుల్ బ్రిడ్జ్) సమీపంలో గల నూతన ఎస్ పి. వి, ఐసీసీసీ, డిఆర్ఎఫ్ నూతన భవనాన్ని మేయర్ యాదగిరి సునీల్ రావు స్మార్ట్ సిటీ, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సందర్శించారు. 14 న్నర కోట్లతో నూతనంగా నిర్మాణం భవనం పురోగతి పనులను తనిఖీ చేసి పరిశీలించారు. జరుగుతున్న కమాండ్ కంట్రోల్ భవన నిర్మాణం పనులపై అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు.



ఇచ్చిన డిజైన్ ప్రకారం పనులు జరుగుతున్నాయా.. లేదా అన్న విషయాన్ని స్వయంగా తనిఖీ చేసి... పనుల వేగవంతం పై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... స్మార్ట్ సిటీ కార్పోరేషన్ ప్రాజెక్టులో చేపట్టిన అన్ని అభివృద్ధి పనులు ఒక ప్రణాళిక ప్రకారం జరుగుతున్నాయని అన్నారు. ఇప్పటి వరకు జరిగిన స్మార్ట్ సిటీ కార్పోరేషన్ అభివృద్ధి లో మా పాలకవర్గం పూర్తి స్థాయిలో విజయవంతం అయిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవలే స్మార్ట్ సిటీ మిషన్ కు పెంచిన గడువులోగా ప్రాజెక్టులో చేపట్టిన పనులన్ని పూర్తి చేసి... ప్రజలకు కరీంనగర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన నగరంగా అందిస్తామని స్పష్టం చేశారు.

స్మార్ట్ సిటీ కార్పోరేషన్ లిమిటెడ్ కు ప్రభుత్వాల నుండి 765 కోట్ల రూపాయల నిధులు వచ్చాయన్నారు. ఇందులో నగరపాలక సంస్థ స్మార్ట్ సిటీ కార్పోరేషన్ కు 735 కోట్లు విడుదలయ్యాయని... ఇందులో 732 కోట్ల రూపాయల ప్రాజెక్టు పనులకు ఖర్చు చేశామని తెలిపారు.కొంత మంది తెలిసి తెలియక అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారని అవన్ని మా పాలకవర్గం పట్టించుకోదన్నారు. ప్రజలు మాకు ఇచ్చిన అవకాశం తో కరీంనగర్ నగరాన్ని సర్వాంగ సుంధరంగా మార్చాలన్నదే మా పాలకవర్గ లక్ష్యం అన్నారు. కొంత మంది సీజనల్ పురుగుల్లాగా వచ్చి మాట్లడే వారి మాటలు పట్టించుకొమని ప్రజలు మాకు ఇచ్చిన బాధ్యత ను ప్రజల కోసమే నెరవేర్చుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ మహేంధర్, డిఈ అయూప్, పీఎంసీ సందీప్, ఏఈ గట్టు స్వామీ కాంట్రాక్ట్ ఏజెన్సీ తదితరులు పాల్గొన్నారు.



## పిల్లల ఎదుగుదల పరిశీలన

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** సున్నా నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లల ఎదుగుదలను లోని మార్పులను బెజ్జంకి మండలంలోని దాచారం గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్ వాడి కేంద్రాల ఆధ్వర్యంలో గ్రోత్ మేళా, ఎత్తు, బరువులు చూడడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి హాజరై ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో గల సున్నా నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు ఎత్తు, బరులను చూడడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం వినోద, మండల పంచాయతీ అధికారి, గ్రామ ప్రత్యేక అధికారి విష్ణువర్ధన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్, అంగన్ వాడి టీచర్లు పుష్పలత, పద్మ, స్వప్న, ఆశా వర్కర్లు రేణుక, సంధ్య, పిల్లల తల్లిదండ్రులు పలువురు పాల్గొన్నారు.

## డీఎస్సీని మూడు నెలలు వాయిదా వేయాలి

- నిరుద్యోగుల పై కక్ష సాధింపు చర్యలు వద్దు
- భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** డీఎస్సీ లో పోస్టులు పెంచి మెగా డీఎస్సీ ప్రకటించాలినీ మరో మూడు నెలలు వాయిదా వేయాలని గత కొంత కాలంగా డీఎస్సీ అభ్యర్థులు ప్రభుత్వానికి విన్నవిస్తున పట్టించుకోకుండా డీఎస్సీ పరీక్ష తేదీలను యధావిధిగా జరుతాయని ప్రకటించడం,ఇది పూర్తిగా నిరుద్యోగల పై కక్ష సాధింపు చర్యగానే భావించాల్సి ఉంటుందని భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్ అన్నారు. తెలంగాణ ఏర్పాటు ఉద్యమము నీరు, నిధులు, నియామకాలు మీద జరిగిందని, రాష్ట్రం ఏర్పడితే ఉద్యాగాలు వస్తాయానీ ఎందరో నిరుద్యోగ యువకులు ప్రాణాలు అర్పించారని అలా 1200 మంది అమరవీరుల త్యాగాల ఫలితంగా రాష్ట్రం ఏర్పడింది అని , గతా ప్రభుత్వంలో ఈ నియామకాలు పక్రియా సరిగా జరగలేదని నిరుద్యోగ యువత అంత గతా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పని చేయడం వల్లనే, ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వము అధికారం లోకి వచ్చి సిఎం గా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారన్నారు.ఇప్పుడు గతంలో జరిగిన విధంగానే ఈ ప్రభుత్వం వ్యవహరించడం సరియైన నిర్ణయం కాదని అన్నారు.. గతా కొన్ని రోజుల క్రితమే టెట్ నిర్వహించి అందులో



క్యాలిపై అయిన వారకి ప్రిపేర్ అవ్వడానికి కానీ సమయం ఇవ్వకుండా ఇంత తొందరగా పరీక్ష నిర్వహించడం వలన కొంతగా టెట్ క్వాలిపై అయిన వారికి తీవ్ర అన్యాయం జరుగుతుందని ఎన్ని రోజుల నుండి వేచి చిస్తూన వీరికి కూడా ప్రిపేరేషని మరో రెండు నెలలు అవకాశం ఇచ్చి డీఎస్సీ అభ్యర్థుల అందరికీ న్యాయం చేయాలని కోరారు.ప్రభుత్వ డీఎస్సీ ని యదవిధంగా నిర్వహిస్తాం అంటే మాత్రం రేపటి రోజు నుండి పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధం అవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో భీమ్ ఆర్మీ నాయకులు నవీన్, విశాల్, శేఖర్, రాజు, ప్రదీప్, దినేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## రైతు రుణమాఫీ తక్షణమే చేపట్టాలి

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కమిటీల పేరుతో కాలయాపన చేయడం తగదని తక్షణమే రైతు రుణమాఫీ చేయాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి డిమాండ్ చేశారు . ఆయన మంగళవారం బెజ్జంకి తహసీల్దార్ కు రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై బిజెపి నాయకులతో కలిసి వినతిపత్రం సమర్పించారు అనంతరం ఆయన మాట్లాడతు కరీఫ్ సీజన్ ప్రారంభమై నెలరోజులు గడిచిన రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పేరుతో ఇచ్చిన హామీని అమలు చేయకపోవడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మేనిఫెస్టోలో తెలిపిన విధంగా ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతన్నలకు రెండు లక్షల రుణాన్ని మాఫీ చేయాలన్నారు.

## సిద్ధప్ప జయంతి వేడుకలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కోహెడ:** తెలంగాణ వేమన సిద్ధప్ప వరకవి 121వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. కోహెడ మండలంలోని సిద్ధప్ప వరికవి స్వగ్రామం ఐన గుండారెడ్డిపల్లిలో ఆయన కుటుంబ సభ్యులు, పలువురు శిష్యులు హాజరై ఘనంగా నిర్వహించినారు . ఈ సందర్భంగా సిద్ధప్ప కుమారుడు మాణిక్య లింగం ఆధ్వర్యంలో ఆయన రాసిన గ్రంథాలలోని పద్యాలను , పాటలను పలువురు ఆలపిస్తూ, భజనలను చేయడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు. కోహెడ మండల కేంద్రంలో జాతీయ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు పిడిశెట్టి రాజు ఆధ్వర్యంలో సిద్ధప్ప వరకవి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రేడ్ ప్యాకెట్లను పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో బసవరాజు లక్ష్మణ్ , చిట్యాల బాలరాజు, ముంజ కిషన్, ఎలగందుల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో ఒకరి గాయాలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఎల్లారెడ్డిపేట:** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి



బస్టాండ్ వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. గొల్లపల్లి గ్రామానికి చెందిన కిష్ట స్వామి గౌడ్ అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంతో యూటర్న్ చేస్తున్నాడు. అదే సమయంలో అక్కపెల్లి బుగ్గరాజుపేట తండాకు చెందిన రాజశేఖర్ అనే వ్యక్తి తన పల్సర్ వాహనంతో అతివేగంతో అజాగ్రత్తగా బలంగా ఢీకొట్టడంతో కిష్ట స్వామి కి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు 108 సమాచారం అందించి ఆసుపత్రికి తరలించారు.



## రాష్ట్ర ఫిషరీష్ చైర్మన్‌ను కలిసిన ప్రశాంత్

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, తంగళ్లపల్లి:** తెలంగాణ రాష్ట్ర ఫిషరీష్ చైర్మన్ గా నియమిథులుయిన మెట్టు సాయి కుమార్ ఈ రోజు మృత్యుకార భవనం హైద్రాబాద్ లో పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్బంగా రాజన్న సిరిసిల్ల జిల్లా పీషరీష్ జనరల్ సెక్రటరీ చెన్నామనేని ప్రశాంత్ మరియు కరీంనగర్ పీషరీష్ చైర్మన్ బండి మల్లేశం లు సాయి కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# డ్రగ్స్ రహిత జిల్లాగా తయారు చేద్దాం..

**యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి..**

**అన్ని విద్యాసంస్థల్లో కాన్సియస్ క్లబ్బుల ఏర్పాటు**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**డ్రగ్స్ నియంత్రణపై అవగాహన కార్యక్రమం**



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ కరీంనగర్:** అధికారులు, ప్రజలు అందరం కలిసి డ్రగ్స్ అనే మహమ్మారిని జిల్లా నుంచి తరిమికొడదామని, కరీంనగర్ ను డ్రగ్స్ రహిత జిల్లాగా తయారు చేద్దామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. మంగళ వారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో డ్రగ్స్ నియంత్రణపై ఎక్సైజ్ శాఖ అధికారులతో పాటు వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువత డ్రగ్స్, ఆల్కహాల్ ఇతర వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. వ్యసనాల బారిన పడి యువత ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. సమస్య మన దాకా వస్తే గాని తెలియదని, సమస్యను మొగ్గలోనే తుంచేస్తే పరిష్కారం లభిస్తుందని తెలిపారు. యువత వాటి బారిన పడకుండా ముందే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జీవితాలను నాశనం చేసుకున్న తర్వాత అప్పుడు ఏం చర్యలు తీసుకున్న లాభం ఉండదని పేర్కొన్నారు. డ్రగ్స్, గంజాయి నియంత్రణకు అసలు మూలాల నుంచి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. డ్రగ్స్, గంజాయి బారిన విద్యార్థులు పడకుండా అవగాహన కల్పించేందుకు జిల్లాలో అన్ని విద్యాసంస్థల్లో కాన్షియస్ క్లబ్ లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇందులో ప్రతి క్లబ్ లో ఇద్దరు ఉపాధ్యాయులు, వాలంటీర్లు, విద్యార్థులు ఉంటారని పేర్కొన్నారు. వీరంతా చెడు వ్యసనాల బారిన పడకుండా విద్యార్థులకు అవగాహన కల్పిస్తారని తెలిపారు. జులై నెల ఆఖరి వరకు అన్ని విద్యాసంస్థలు, హాస్టల్లల్లో కాన్సియస్ క్లబ్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డి డ్రగ్స్ మాఫియా నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. డ్రగ్స్, గంజాయి కొనుగోలు చేసినా విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నాన్ బెయిలబుల్ కేసులతో పాటు జైలు శిక్ష పడే అవకాశం ఉందని తెలిపారు. వీటిపై విస్తృతంగా అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నారని, వారికి మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి వ్యక్తికి జీవితమనది ఒకేసారి వస్తుందని గుర్తు ఎరగాలని పేర్కొన్నారు. చెడు మార్గంలో పయనిస్తూ జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. జిల్లాలో డ్రగ్స్, గంజాయి ఎవరైనా విక్రయించినా, కొనుగోలు చేసిన వారు ఎక్సైజ్ తో పాటు అధికారులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. ఏమైనా వివరాలు తెలిస్తే కరీంనగర్ లోని కంట్రోల్ రూమ్ 8019263862, టీజీఎన్ ఏబీ నంబర్ 8712671111 కు సమాచారం ఇవ్వాలని కోరారు. లక్ష్య సాధనకు విద్యార్థులు కఠోరంగా శ్రమించాలని సూచించారు. అనంతరం విద్యాసంస్థల్లో ఏర్పాటు చేయనున్న కాన్షియస్ క్లబ్బులకు సంబంధించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీనివాసరావు, జిల్లా వైద్యాధికారి సుజాత, సంక్షేమ అధికారి సరస్వతి, వ్యవసాయ అధికారి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**ఇన్నోవేటర్‌లో కరీంనగర్ కు మంచి గుర్తింపు తేవాలి**

ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమానికి ప్రజలు జిల్లా నుంచి పెద్ద ఎత్తున ఆవిష్కరణలు పంపించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. తద్వారా చక్కని ఆవిష్కరణలతో కరీంనగర్ కు మంచి గుర్తింపు తీసుకురావాలని సూచించారు. మంగళ వారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం పై అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత ఏడాది కరీంనగర్ జిల్లా నుంచి 100 ఆవిష్కరణలు వచ్చాయని తెలిపారు. ఈ సంవత్సరం అంతకంటే ఎక్కువగా ఆవిష్కరణలు చేయాలని సూచించారు. ఇందుకు వయసుతో నిమిత్తం లేదని, విద్యార్థులు, యువత, వృద్ధులు ఎవరైనా ఏ సమస్య పైన అయినా ఆవిష్కరణ చేయవచ్చని పేర్కొన్నారు. ఆవిష్కరణలు ఆగస్టు మూడో తేదీలోగా పంపించాలని సూచించారు. ఆవిష్కరణలకు సంబంధించిన నాలుగు ఫోటోలు, 100 పదాలు, రెండు నిమిషాలు నిడివి గల వీడియో ఆవిష్కరణ పేరు, సెల్ నెంబరు, వృత్తి, పూర్తి వివరాలు 9100678543 వాట్సాప్ నంబర్ కు పంపించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, ఈడియం శ్రీరామ్ శ్రీనివాస్ రెడ్డి, ఇంటింటా ఇన్నోవేటర్ జిల్లా కోఆర్డినేటర్ మణిదీప్, అధికారులు పాల్గొన్నారు.

# రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేసుకుందాం



**వేములవాడ కృతజ్ఞత సభలో బండి సంజయ్**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, వేములవాడ:** కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించిన వేములవాడ నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలి పేందుకు వేములవాడ పట్టణంలోని భీమేశ్వర గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన సభకు ముఖ్య అతిధిగా కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హాజరై వివిధ కుల, వృత్తి సంఘాల నాయకులను సన్మానించా రు. ఈ సందర్భంగా సభకు హాజరైన వారిని ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడుతూ నన్ను భారీ మెజారిటీతో గెలిపించిన మీ అందరికీ రెండు చేతులు జోడించి ధన్యవాదాలు చెబుతునన్నారు . నరేంద్రమోదీని ప్రధానమంత్రిని చేయడంలో మీ అందరి భాగస్వామ్యం ఉందిని మీరు నన్ను గెలిపిస్తే నేను మీ తరపున మోదీకి ఓటేసినాని మీరు భారీ మెజారిటీతో గెలిపించినందునే నన్ను కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బాధ్యతలు అప్పగించారని తెలిపారు.మీ నమ్మకాన్ని నేను ఎన్నడూ వమ్ము చేయనని కొన్ని పార్టీలకు బాంబు పేలుళ్లు లేవని, అర్ధరాత్రి నక్సలైట్ల హత్యల్లేవని బోర్ కొడుతోం దని మాట్లాడటం సిగ్గుచేటని వ్యాఖ్యణించారు.అవేమీ లేకుండా చేసిన వ్యక్తి మోదీ అని ఒకవేళ మోదీ ప్రభుత్వం లేకుంటే 370 ఆర్టికల్ రద్దు చేసే సాహసం ఎవరూ చేసేవాళ్లు కారని అన్నారు . మొన్నటి వరకు పార్లమెంట్ చేసే చట్టాలు జమ్మూకాశ్మీర్ లో వర్తించేవికావని భారతీయ జెండా ఎగిరేది కాదని అందుకే 370 ఆర్టికల్ ను రద్దు చేసినమని అక్కడ అభివృద్ధి శరవేగంగా జరుగుతోందన్నారు.అయోధ్యలో రామ మందిర నిర్మాణం మోదీ సర్కార్ తోనే సాధ్యమైందన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలని ఎన్నికల తరువాత అభివృద్ధి ప్రజా సంక్షేమమే బీజేపీ ధ్యేయంమని తెలిపారు.కాని కేంద్రం వేములవాడ ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు సానుకూలంగా ఉన్నా గత బీఆర్ఎస్ ప్రభుత్వం సహకరించలేదన్నారు.ఈసారి నేను కేంద్ర మంత్రి కాగానే రాజన్న ఆలయ అభివృద్ధి కోసం కేంద్ర పర్యటన సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను కలిశానాని అభివృద్ధి కి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తన్నానారని తెలిపారు.నియోజకవర్గంలోని ఎమ్మెల్యేసహా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కొండగట్టు, రాజన్న ఆలయాలను అభివృద్ధి చేసి తీరుతానని ఈ విషయంలో అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు.

## నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, వేములవాడ:** వేములవాడ పట్టణ నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో బద్ది పోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించారుఈ బోనాల కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, పట్టణ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్, నాగుల రాము గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు పోతుగంటి వెంకన్న బోనాల కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బోనాల సందర్భంగా అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో బద్ది పోచమ్మ అమ్మవారు చూడాలని వారు ఆకాంక్షించారు.సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆ అమ్మవారిని వేడుకున్నారు.నాయి బ్రాహ్మణ కులస్తులు వృత్తిపై జీవించేవారు ఎక్కువగా ఉంటారు కాబట్టి వారికి వృత్తిలో ఇంకా వారికి బలం చేకూర్చేటట్టు చూడాలని ఆ అమ్మవారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు ఉన్నారు.

## పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

**ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజనీకాంత్**




**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాజన్న సిరిసిల్ల ఆఫీస్ బేరర్స్ సమావేశం మంగళవారం రోజున జిల్లా కార్యాలయంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగారపు రజనీకాంత్ హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రజనీకాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా ర్థులకు రావాల్సిన ఫీజు బకాయిలు విడుదల చేయ కపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నా రని గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వమైన విద్యారంగం గురించి పట్టించుకుంటుందని అనుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యార్థులను చిన్నచూపు చూస్తుందని అన్నారు ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో కనీస విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటని అన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 12న చలో కలెక్టరేట్ నిర్వహిస్తున్నామని జిల్లాలో ఉన్న విద్యార్థులు అందరూ కలెక్టరేట్ కు అధిక సంఖ్యలో రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంద అనిల్, మల్లారపు ప్రశాంత్, జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర రాకేష్, నాయకులు ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రికి సన్మానం



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కోనరావుపేట:** వేములవాడ పర్యటనకు వచ్చిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గారిని కోనరావుపేట మండల అధ్యక్షులు గొట్టే రాంచంద్రం జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్ రావుల ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం బీజేపీ కోనరావుపేట మండల శాఖ ఆధ్వర్యంలో గజమాల వేసి శాలువతో సత్కరించారు.ఇట్టి కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు వెలిశాల రవి,బొల్లారం తిరుపతి, ఆకుల నాగరాజు, బెంద్రపు శ్రీనివాస్ రెడ్డి జిల్లా నాయకులు మండల నాయకులు బూత్ అధ్యక్షులు కుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వాలీబాల్ కిట్లు అందజేసిన ముస్తాబాద్ ఎస్ఐ

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ముస్తాబాద్:** ముస్తాబాద్ మండల కేంద్రంలో దోస్తీ మీట్ జిల్లాస్థాయి వాలీబాల్ కబడ్డీ పోటీల్లో భాగంగా ముస్తాబాద్ మండల క్రీడాకారులకు ఎస్సై శేఖర్ రెడ్డి ఈ రోజు వాలీబాల్ కిట్లు అందించారు. జిల్లా స్థాయిలో 12వ తేదీన జరగబోయే ఫైనల్ మ్యాచ్లు క్రీడల్లో పాల్గొని ముస్తాబాద్ కు మొదటి బహుమతి, ద్వితీయ బహుమతి అలాగే మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు గజ్జల రాజు ,ఎక్స్ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్, కొండం రాజిరెడ్డి, వుచ్చిడి బాలిరెడ్డి, కోల కృష్ణ, మిరుదొడ్డి భాను, రంజాన్ నరేష్, కానిస్టేబుల్ రాజశేఖర్,కుమార్ మండల యువత క్రీడాకారులు పాల్గొన్నారు.



## గౌనులో మెరిసిన ఫారియా

ఫారియా అబ్దుల్లా తెలుగు చిత్ర పరిశ్రమలో ప్రముఖ యువనటి. ఆమె 2021లో జాతి రత్నాలు చిత్రంలో ఆకట్టుకునే అరంగేట్రంతో సీన్‌లోకి అడుగుపెట్టింది. తక్కువ వ్యవధిలో, ఫారియా పరిశ్రమలో తనకంటూ ఒక ముఖ్యమైన స్థానాన్ని సంపాదించుకుంది. ఆమె నటనా నైపుణ్యానికి మాత్రమే కాకుండా ఆమె ఆకర్షణీయమైన ఆకర్షణ మరియు పాపం చేయని ఫ్యాషన్ సెన్స్‌కు కూడా ప్రసిద్ధి చెందింది. ఫారియా చాలా మంది హృదయాలను గెలుచుకోగలిగింది. ఇటీవల ఫరియా అబ్దుల్లా తన తాజా సోషల్ మీడియా పోస్ట్‌లతో పట్టణంలో చర్చనీయాంశ మైంది. ఇన్‌స్టాగ్రామ్‌లో, ఆమె తన తాజా ఫోటోషూట్ నుండి చిత్రాలను పంచుకుంది. అది ఆమె అభిమానులను ఆశ్చర్యపరిచింది. తాజా ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో, ఫరియా అద్భుతమైన దుస్తులలో స్వచ్ఛమైన అధునాతనతను వెదజల్లుతోంది. దుస్తులు, మెరిసే బంగారు గౌను సంక్లిష్టమైన నమూనాలతో అలంకరించబడి, ఆమె మనోహరమైన ప్రవర్తనను సంపూర్ణంగా పూర్తి చేస్తుంది. లోతైన వి-నెక్ డిజైన్ ఆకర్షణను జోడిస్తుంది. ఫరియా అబ్దుల్లా చివరిసారిగా మళ్లి అంకం దర్శకత్వం వహించిన ఆ ఒక్కటి అడక్కు చిత్రంలో నటించారు. రాజీవ్ చిలక నిర్మించిన ఈ చిత్రాన్ని చిలకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై భరత్ లక్ష్మీపతితో కలిసి నిర్మించారు.



## ధర్మం సమాజ వికాసానికి దోహదపడుతుంది

### పురాణం మహేశ్వర శర్మ

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ కరీంనగర్:** మానవ జీవితానికి, సమాజ వికాసానికి ధర్మం తప్పని సరి అని వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ అన్నారు. కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీ దుర్గాభవా నీ ఆలయంలో జరుగుతున్న ఆషాడ శాకంబరీ ఉత్సవాలలో భాగంగా మంగళవారం ఆలయంలో సుహాసినీల సౌందర్య లహరి పారాయణం జరిగిం ది. ఈ సందర్భంగా ఆయన ఆ్యధ్యాత్మిక ప్రసంగం చేస్తు ధర్మం రక్షణ కవచం వంటిదని దాన్ని ఆచరిం చడం అందరి కర్తవ్యమని, ధర్మాచరణ సమాజాన్ని సన్మార్గంలో నడిపిస్తుందన్నారు. శాకాంబరీ ఉత్సవా లలో భాగంగా మంగళవారం అమ్మవారిని కరివేపా కు మాలలతో అలంకరించారు. విశేష హారతులిచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు అమ్మవారిని దర్శించుకుని చీరెసారె సమర్పించి ఓడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకు న్నారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఫౌండర్ వంగల లక్ష్మణ్, కమిటీ బాధ్యులు, భక్తులు పాల్గొన్నారు.

